నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
11.03.2026

నాగూర్ల వెంకటేశ్వర్లకి జన్మదిన శుభాకాంక్షలు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నూతనంగా తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లకు జిల్లా, మండల, గ్రామాల ఆరెకుల బంధువులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమకొండ మరియు ఉమ్మడి కరీంనగర్ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, ఎల్కతుర్తి మండల ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు మండల ప్రధాన కార్యదర్శి హింగే రవీందర్ మండల ఉపాధ్యక్షులు ఎనకమూరి బిక్షపతి బూర్గుల ఫిరోజి సహాయ కార్యదర్శులు వరికిల కృష్ణ హింగే రమేష్ కరెట్ల పెల్లి రమేష్ ఇరువాలా శంకర్ అలాగే ఆరేపల్లి సర్పంచ్ తదితరులు పాల్గొని వెంకటేశ్వర్లు కి శుభాకాంక్షలు తెలియజేశారు

ఆథ్లెటిక్స్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ శాత్రజుపల్లి విద్యార్థులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

అథ్లెటికీ అసోసియేషన్ ఆధ్వర్యములో నిర్వాహించిన జిల్లా స్థాయి 3వ రిలే కార్నివాల్ ఆథ్లెటిక్స్ సెలక్షన్స్ ప్రభుత్వం జూనియర్ కళాశాల సిరిసిల్ల జరిగింది. ఈ అథ్లెటిక్స్ పోటిలలో 14 సం॥రాల బాలబాలికలు విభాగంలో జిల్లా పరిషత్ శాత్రజుపల్లి పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి వైష్ణవి 60 మీటర్ల పరుగుపందెం ప్రవచన్ 7వ తరగతి విద్యార్థి 600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి 15-03-2026 హన్మకొండ స్టేడియంలో లో నిర్వహించబోయే స్టేట్ లెవెల్ కాంపిటీషన్ సాధించడం జరిగింది. ఇట్టి విద్యార్థులను ప్రోత్సహించి స్టేట్ లెవల్ పోటిలకు తీసుకు వెళ్తున్న మపారిశాలలో పనిచేస్తున్న రవి పిటిని మరియు విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

రామారెడ్డి మాజీ జెడ్పిటిసి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మాజీ జెడ్పిటిసి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వస్తుండగా తూప్రాన్ వద్ద అదుపుతప్పి కారు పల్టీ కొట్టి చెట్టుకు ఢీకొంది. కారులో ముగ్గురు ప్రయాణం చేస్తున్నారు. వారిలో ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది. షబ్బీర్ అలీకి ముఖ్య అనుచరుడుగా ఉన్న నా రెడ్డి మోహన్ రెడ్డి రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామానికి చెందిన వారు. ప్రస్తుతం కొంపల్లి లో నివాసం ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు కామారెడ్డికి వచ్చి వెళుతుంటారు. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టుకు ఢీకొని ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. మృతునికి భార్య ,కుమార్తె ఉండగా పెళ్లి చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్లో రామారెడ్డి మండలం నుంచి కాంగ్రెస్ నాయకుడుగా చలామణి అవుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పనిచేసిన నా రెడ్డి మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో చెందడం కామారెడ్డి జిల్లాలో విషాదం నెలకొంది.

108 రోజులు పూర్తయిన శ్రీరామ పారాయణం

- శ్రీరామ పారాయణం చేస్తున్న భక్తులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

శ్రీ రాముని రక్ష సమస్త ప్రాణికోటికి ఉండాలనే సంకల్పంతో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో గల స్వప్నలోక్ కాలనీలో గత 108 రోజులనుండి శ్రీరామ పారాయణం చేస్తున్నామని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అర్చకులు శ్రీ హర్ష తెలిపారు. ఈ శ్రీరామ పారాయణం నవంబర్ 22 న ప్రారంభించామని మంగళవారం రోజున పూర్తి అయిందని అన్నారు. ఈ 108 రోజుల పారాయణంలో ప్రతి రోజు హనుమాన్ చాలీసా, ప్రతి శనివారం రామరక్ష స్తోత్రం, పారాయణాలు, సహస్ర దీపాలంకరణ, రుద్రాభిషేకాల వంటి పలు కార్యక్రమాలు భక్తులు, కాలనీ వాసులచే ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జయరామ జయ జయరామ అంటూ పిల్లలు, మహిళలు, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై

బీజేపీ కౌన్సిలర్ల ఫైర్..

నీలగిరివార్త: ప్రతినిధి

వార్డుల్లో శానిటేషన్ లేబర్లు ఎక్కడ పని చేస్తున్నారని బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ప్రశ్నించారు. తమ వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం బీజేపీ కౌన్సిలర్లు కమిషనర్‌ను కలిశారు. వార్డుల్లో శానిటేషన్ లేబర్లు ఎక్కడ పని చేస్తున్నారని బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ప్రశ్నించారు. తమ వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను కమిషనర్ ముందు ప్రస్తావించగా కమిషనర్ నుంచి సమాధానం రాకపోవడంతో కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం విషయంలో కమిషనర్ దాటవేత ధోరణి అవలంభించడంతో వారు ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పట్టణంలో శానిటేషన్ లేబర్ హాజరు పట్టికలో ఉన్నప్పటికీ వారు వార్డుల్లో పని చేయడం లేదన్నారు.। హాజరుపట్టికలోనే..8వ వార్డులో పని చేస్తున్నట్లు చెబుతున్న ఇందిర, 34వ వార్డులో పని చేస్తున్నట్లు చెబుతున్న స్వప్న, 43వ వార్డులో పని చేస్తున్నట్లు చెబుతున్న రాజేశ్వరి వీరిలో ఎవరు కూడా శానిటేషన్ పని చేయటం లేదని కౌన్సిలర్లు వివరించారు. సదరు వర్కర్లు హాజరు పట్టికలో మాత్రం రోజూ పని చేస్తున్నట్లు హాజరు వేస్తున్నారని పేర్కొన్నారు. వాళ్లు ఏదైనా నాయకుడి ఇంట్లో పని చేస్తున్నారా..? లేక అధికారి ఇంట్లో పని చేస్తున్నారా..? అని కమిషనర్‌ను ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వలేదని తెలిపారు.కమిషనర్ నిర్లక్ష్యధోరణి తగదు..ఏ శాఖ గురించి అడిగినా సమాధానం ఇవ్వడం లేదని, పూర్తిగా నిర్లక్ష్య పూరిత సమాధానం కమిషనర్ నుంచి వస్తోందని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటేషన్ లేబర్, వీధి దీపాలు, చెత్త సేకరణ బండి, చెత్త సేకరణ ట్రాక్టర్, దోమలు రాకుండా కొట్టే ఫాగ్ మిషన్, రాబోయే ఎండాకాలానికి సంబంధించి తాగునీటి ప్రణాళిక వంటి అంశాలపై వారం రోజుల్లో పరిష్కార మార్గాలు చూపాలని మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించామన్నారు. వారం రోజుల్లో పరిస్థితులు మారకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

కోదాడ: 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా,అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి, కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

- రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ డీఎస్పీ పుష్పన్ కుమార్
- కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి

ఎల్కతర్తి నీలగిరి వార్త ప్రతినిధి:

సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్ కంట్రోల్‌పై అవగాహన కార్యక్రమం ఎల్కతుర్తి లోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ డీఎస్పీ పుష్పన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు యువత ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన పేర్కొన్నారు మాదకద్రవ్యాల సమస్యను సమాజం మొత్తం కలిసి ఎదుర్కొంటేనే పూర్తిగా నిర్మూలించగలమని ఆయన అన్నారు ఈ సందర్భంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక మానసిక మరియు సామాజిక సమస్యలను వివరించారు ముఖ్యంగా విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు అనంతరం కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు ప్రజలందరితో కలిసి డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని చేతులు చాపి ప్రతిజ్ఞ చేయించారు మాదకద్రవ్యాల వ్యసనం సమాజానికి ప్రమాదకరమని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు అదేవిధంగా స్థానిక పాఠశాలల ప్రిన్సిపల్స్‌కు ప్రతి రోజు కనీసం ఒక గంట పాటు విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలు వాటి నిర్మూలన అవసరం గురించి అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు చిన్న వయసు నుంచే విద్యార్థుల్లో మంచి అలవాట్లు పెంపొందిస్తే భవిష్యత్తులో సమాజం ఆరోగ్యకరంగా మారుతుందని తెలిపారు ఈ సందర్భంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు పిల్లలు అందరూ మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని ఆయన అన్నారు. "ప్రస్తుతం మీకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయి కానీ మేము చదివిన రోజుల్లో అంత సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి చెడు అలవాట్లకు దూరంగా ఉండి పెద్దల మాటలకు గౌరవం ఇచ్చాం అందుకే ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నాం మీరు కూడా పెద్దలు చెప్పినట్లుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుంటే భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా మంచి పౌరులుగా మంచి అధికారులుగా ఎదుగుతారు సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని సూచించారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఎస్ఐ అకినేపల్లి ప్రవీణ్ స్థానిక పోలీస్ సిబ్బంది స్థానిక కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్మెన్ సుకినే సంతాజి గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రసేన రెడ్డి మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పోలీస్ అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమం ద్వారా విద్యార్థులు యువతలో డ్రగ్స్ ప్రమాదాలపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం

- జీడిమెట్ల సీఐ మల్లేష్

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్)కుత్బుల్లాపూర్ :

భాగ్యరధి డిగ్రీ కాలేజ్‌లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు

చింతల్: యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు మరియు వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు చింతల్‌లోని భాగ్యరధి డిగ్రీ కాలేజ్లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అలవాట్లు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాయుడు గారు,డి ఐ ధనుంజయ్ మరియు వారి బృందం కూడా పాల్గొని మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి కలిగే నష్టాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగంపై పోలీసులు తీసుకుంటున్న చర్యలను కూడా తెలియజేశారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ గారు, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ గారు

పాల్గొన్నారు. అలాగే బీకాం, బీఎస్సీ, బీబీఏ విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, మార్చి 10 నీలగిరి వార్త :

అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులతో ఎమ్మెల్యే "రివ్యూ మీటింగ్" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తయిన వాటికి ప్రారంభోత్సవాలకు (గృహ ప్రవేశం) ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కానీ లిస్ట్ తయారు చేయాలన్నారు. ఎమ్ జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని హౌసింగ్ ఏఈ, మరియు ఎంపీడీవో లను ఆదేశించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అనిత ,ఎంపీడీవో లు, ఎమ్మార్వో లు, మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం - రికార్డుల అస్తవ్యస్తం

- ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ
- ఫరూక్ నగర్ మండల పంచాయతి అధికారికి ఛార్జ్ మెమో

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో ఇద్దరు గ్రామ పంచాయతీ కార్యదర్శులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సస్పెండ్ చేశారు. వీరితోపాటు మండల పంచాయతీ అధికారికి చార్జ్ మెమో జారీ చేశారు. ఫరూక్ నగర్ మండలంలోని కాశిరెడ్డి గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి వాసవా చారి, అదేవిధంగా బూర్గుల గ్రామ కార్యదర్శి సరోజలను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాసవా చారి రికార్డుల నిర్వహణలో విఫలం చెందడమే కాకుండా ఉద్యోగంలో అలసత్వం ప్రదర్శించినందుకు అతనిపై సస్పెన్షన్ వేటు పడింది. అదేవిధంగా బూర్గుల గ్రామ కార్యదర్శి సరోజ ఎలాంటి అనుమతులు లేకుండా సెలవుపై వెళ్లిపోవడం ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం చేయడంతో ఆమెను కూడా సస్పెండ్

చేసుకున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులను దిశా నిర్దేశం చేయడంలో ఫరూక్ నగర్ మండల పంచాయతీ అధికారి జయంత్ రెడ్డి విఫలం కావడంతో ఆయనకు కూడా కలెక్టర్ ఛార్జ్ మెమో జారీ చేశారు. ఈనెల తొమ్మిదిన జిల్లా పంచాయతీ అధికారి ఆయా గ్రామాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ లోటుపాట్లు గ్రహించిన అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు..

మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందాం

మాదాపూర్ నీలగిరి వార్త :

చెత్తవేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ మాదాపూర్ సర్కిల్ 50 శానిటేషన్ సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదాపూర్ డివిజన్ లోనీ పార్వత్ నగర్ మరియు తదితర వద్ద బహిరంగ ప్రదేశంలో చెత్త వేయకుండా ఆపిల్ పండ్లను మరియు గులాబీ పూవుతో అవగాహనా కలిపించిన జిహెఎంసి సిబంది శానిటేర్టీ ఫిల్డ్ అసిస్టెంట్ అజహరుద్దీన్ మాదాపూర్ లోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని, చెత్తను వాహనాల్లోనే వేసి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. నగరాన్ని, మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందామని కోరుతూ గులాబీ పువ్వులిచ్చి, పండ్లను ఇచ్చి ప్రజలను వేడుకున్నారు.

స్వచ్ఛ ఆటో రిక్షా కార్మికులపై సీఎం వ్యాఖ్యలు అర్థరహితం

- ఆటోనగర్ డంపింగ్ యార్డు వద్ద స్వచ్ఛ ఆటో రిక్షా కార్మికుల నిరసన

ఎల్బీనగర్ నీలగిరి వార్త మార్చి 10 :

హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రతకు స్వచ్ఛ ఆటో కార్మికులు చేస్తున్న సేవలను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించకపోగా, ఆటో కార్మికులపై అర్థరహిత వ్యాఖ్యలు చేశారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీహెచ్ఎంసీ స్వచ్ఛ టిప్పర్, ఆటో డ్రైవర్ జేఏసీ చైర్మన్ ఆలకుంట రాము ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం ఆటోనగర్ డంపింగ్ యార్డ్ లో సీఎం వ్యాఖ్యలకు నిరసనగా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డును రాంకీ లాంటి పెట్టుబడిదారీ సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం చేస్తున్నటువంటి ఆలోచనను తక్షణమే విరమించుకోవాలన్నారు. తరతరాలుగా జీవనాధారంగా ఇంటింటికీ చెత్తను సేకరిస్తూ వేలాది కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో గత ప్రభుత్వంలో స్వచ్ఛ ఆటో లను కార్మికులకు అందజేసిందన్నారు. దాదాపు పది సంవత్సరాలకు పైగా స్వచ్ఛ ఆటో లతో ఇంటింటికి చెత్తను సేకరిస్తున్న కార్మికులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తమకు తీవ్ర ఆవేదనను గురిచేసాయని, ఐదువేల ఆటోలను ఎక్కడ పంపిణీ చేశారో, ప్రభుత్వం వెంటనే వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి తోడ్పాటు అందించకుండా కుట్రలు చేయడం తగదన్నారు. కార్మికులకు వైద్య ఆరోగ్య భీమా, ఇన్సూరెన్స్ మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాల్సింది పోయి ఈ వృత్తిపై జీవనం సాగిస్తున్న వేలాది మంది కుటుంబాలకు అన్యాయం చేయాలని చూడడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, పిల్లలకు ఉచిత విద్యా వైద్యం, ఆటోల మెయింటెనెన్స్ కు ప్రత్యేకంగా

నిధులు కేటాయించి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో తాము ఇంటిలో ఉండకుండా హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రభుత్వం చెత్త సేకరించే కార్మికులకు మాత్రం కనీస భరోసా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కరోనా సమయంలో చనిపోయిన కార్మికులకు ప్రభుత్వమే తక్షణమే కార్మిక కుటుంబాలకు 30 లక్షల చొప్పున నష్టపరిహారం పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై ఆటో రిక్షాలు ఇప్పించాలని, కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలని, చెత్తను తరలించడానికి డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ పి.కృష్ణ, కార్మికులు బాలస్వామి, సంతోష్, భాషా, సంతోష్, రాజేశ్, రామకృష్ణ, నర్సింహ, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

మల్కాజిగిరి నీలగిరి వార్త

మల్కాజిగిరి మౌలాలి డివిజన్‌లో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులకు అవసరమైన పెన్‌లు, పెన్సిల్‌లు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ డివిజన్ అధ్యక్షుడు జి.డి. సంపత్ గౌడ్ ప్రవీణ్,యూసుఫ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల శీనివాస్ కపిల్ మహిళా నాయకురాళ్లు ఆశ, ఇంద్రమ్మ, మరియు నాయకులు చంకు శ్రీనివాస్, గడ్డం సత్తన్న, మంద భాస్కర్, శ్రీనివాస్, చందు, పార్థు, పాండురంగ చారి, సిద్ధిక్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, విక్కీ, సాయి, తనీష్, పవన్, నీరజ్, హనీష్, రిషి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి- మధుయాష్కి గౌడ్

- మైనారిటీ సోదరులకు రంజాన్ కానుకలు పంపిణీ ప్రారంభమైనట్లు వెల్లడి

ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 10):

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మైనారిటీ సోదర కుటుంబాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రంజాన్ కానుకలను అందిస్తుందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆయా డివిజన్ల లోని ప్రతి మసీదు కమిటీకి సుమారు 250 చొప్పున రంజాన్ తోఫా కానుకలను అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా మసీదులలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం రూ. లక్ష వరకు ఆర్థిక సహకారం అందిస్తుందని.. మైనారిటీ సోదరులందరూ పండగను సంతోషంగా జరుపుకోవాలన్నది ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్లు మొదలు, రూ. 50 వేల ఆర్థిక సహకారం, మొపెడ్ వెహికల్స్ అందించడం తదితర చేయూతనందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గనికి చెందిన దమ్ము భవాని గారికి 2 లక్షల యాభైవేల రూపాయల ఎల్ వో సి ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్ :

దమ్ము భవాని అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి లిఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల రూజ మంజూరు చేపించడం జరిగింది.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అరుణ్, లక్ష్మణ్, రంగా, సాయి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చెయ్యాలి

- బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలభిందెల శ్రీనివాస్.

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్)కుత్బుల్లాపూర్:

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చెయాలనీ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ఉమా మహేశ్వర రెడ్డి కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20,000/- కోట్లు కేటాయిస్తాము అని అన్నారు. అదే విదంగా వివిధ సామాజిక తరగతులకు ఆర్థిక సహాయ సహకారాలు చేతు వృతులకు ఆర్థిక సహాయం వంటి హామీలు ఇవ్వడం జరిగింది. అని అన్నారు. కనుక వారం రోజులలో జరిగే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 55వేల కోట్లు కేటాయించి, బీసీ డిక్లరేషన్ హామీలను నిజాయితీగా అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇందిరమ్మ కాలనీ డివిజన్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మదినగూడ లో శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేత బాలింగ్ గౌతమ్ గౌడ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హాపిజ్ పేట్ డివిజన్ పరిధిలో ని మదీనగూడ ప్రాంతంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షిక కళ్యాణ మహోత్సవంఅత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని "ఆ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. "మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయి. భక్తి భావం సమాజంలో ఐక్యతను పెంచుతుంది.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గౌతమ్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



మండల కేంద్రం లో ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలెలి129 వర్ధంతి వేడుకలు

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

సమాజం లో ఆడపిల్లల చదువు ల కోసం అహర్నిశలు శ్రమించిన సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలె 129 వ వర్ధంతి వేడుకలు నవాబుపేట్ మండల కేంద్రం లో దళిత సంఘాల ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది భారత దేశం లో మొదటి ఉపాధ్యాయురాలు అని నాయకులు అన్నారు సమాజం లో అందరు బాగా చదుకొని ముందు కు రావాలని కోరారు ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు రవి కుమార్ మాదిగ దళిత అవార్డు గ్రహీత శివరాజ్ జాన్ రత్నం అంజయ్య దేవయ్య శ్యామ్ లక్ష్మణ్ బద్రి పాండు దశరథ్ ఈశ్వర్ పాండు శ్రీధర్ శ్రీనివాస్ వెంకట్ శ్రీనివాస్ ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ టెర్రస్ అపార్ట్మెంట్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 10)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగోల్ డివిజన్ లోని గ్రీన్ టెర్రస్ అపార్ట్మెంట్ లోని మహిళలు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ వేడుకల్లో అపార్ట్మెంట్లోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వే నంబర్ 3లో 5.13ఎకరాలు, 30లో 3 ఎకరాలు

- తోలుకట్ట ఎల్లయ్యకు ఆరుగురు కుమారులు
- తోలుకట్ట గోపయ్య వాటా భూమిని అక్రమంగా తమ పేర్లపైన బదలాయించుకున్న తోలుకట్ట శివయ్య వారసులు బందయ్య, రాజు
- బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ భర్త కీ.శే.తోలుకట్ట గోపయ్య.

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని తోలుకట్ట వెంకటమ్మ భర్త కీర్తిశేషులు తోలుకట్ట గోపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ ఆమె కుమారులు తోలుకట్ట బాబురావు తోలుకట్ట కృష్ణలతో కలిసి మీడియాతో మాట్లాడారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పరిధిలోగల పూడూరు మండలానికి చెందిన ఎన్కేపల్లి గ్రామ నివాసి తోలుకట్ట ఎల్లయ్యకు ఆరుగురు కుమారులు. తోలుకట్ట శివయ్య, తోలుకట్ట లక్ష్మయ్య, తోలుకట్ట చంద్రయ్య, తోలుకట్ట జంగయ్య, తోలుకట్ట నర్సిములు, తోలుకట్ట గోపయ్య. సర్వే నంబర్ 3 లో 5.13 ఎకరాలు, సర్వే నంబర్ 30 లో 3 ఎకరాలు కలదని బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ భర్త కీ.శే.గోపయ్య తెలిపారు. మొత్తం 8.13 ఎకరాల భూమి ఉన్నదని ఆమె స్పష్టం చేశారు. తోలుకట్ట ఎల్లయ్య ఆరుగురు కుమారులు భూమిని పంచుకుంటే ముగ్గురికి 1.15ఎకరాలు, మరో ముగ్గురికి 1.16 ఎకరాలు రావల్సి ఉన్నదని ఆమె చెప్పారు. 1985వ సంవత్సరం నుండి 2005 వరకు పహాణిలో ఆరుగురి పేర్లపై రికార్డై ఉందని ఆమె అన్నారు. కానీ, కీ.శే. తోలుకట్ట గోపయ్యకు రావాల్సిన భూమిని కీ.శే.తోలుకట్ట శివయ్య వారసులైన తోలుకట్ట బందయ్య, తోలుకట్ట రాజు

అక్రమంగా మా భూమిని తమ పేర్లపై చేసుకున్నారని తోలుకట్ట వెంకటమ్మ తెలిపారు. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి పరిశీలించి మాకు రావాల్సిన భూమిని మాకు ఇప్పించి బాధ్యులను కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. మాకు రావాల్సిన భూమి గురించి తహశీల్దార్ కు, ఆర్డిఓకు, జిల్లా కలెక్టర్ కు 2026 ఫిబ్రవరి 9 న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. నేను ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి స్పందన లేకపోవడంతో 2026 మార్చి 9న కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె, ఆమె కుమారులు చెప్పారు.

ఆస్తి పన్ను వసూళ్ల వేగాన్ని పెంచాలి

- పట్టణ అభివృద్ధి శాఖ నోడల్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. విశాల్ రాజు

తాండూరు, మార్చి 10 నీలగిరి వార్త :

ఆస్తి పన్ను వసూళ్ల వేగాన్ని పెంచాలని పట్టణ అభివృద్ధి శాఖ నోడల్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. విశాల్ రాజు తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్ల వేగాన్ని పెంచాలని, లక్ష్యాలకు అనుగుణంగా అస్థి పన్ను వసూలు చేయకపోతే రాష్ట్ర, కేంద్ర గ్రాంట్లు నిలిచిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. మంగళవారం తాండూర్ మున్సిపాలిలో కొనసాగుతున్న

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. శాంతినగర్ పార్క్ లో పార్కు క్లీనింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తిపన్ను వసుల్లో తాండూర్ మున్సిపాలిటీ వెనుకబడి ఉందని ,వేగం పెంచాలనివార్డ్ ఆఫీసర్స్ ను,బిల్ కలెక్టర్లను ఆదేశించారు. యు ఐ డి ఎఫ్ పనులు, అమృత్ 2.0, పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులు అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీకి సంబంధించి ఆక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆయన సూచించారు. అంతకుముందు ఆయన డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ పనులను, డి అర్ సి సెంటర్, ఏబీసీ సెంటర్ ను పరిశీలించారు. స్వచ్ భారత్ మిషన్ కింద చేపడుతున్న పనులపై ఆరా తీశారు. అమృత్ 2.0 కింద చేపడుతున్న (2) వాటర్ ట్యాంకులను పరిశీలించారు. ఆయన వెంట చైర్ పర్సన్ నీరజ, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ మల్లేశం, ఏఈ కాజా హుస్సేన్,ఉదయ్ కుమార్, టి పి బి ఓ లు ప్రియా, నరేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామ పెద్దలారా... గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ.. లో గ్రామ ప్రజలు సహకరించాలి..
- మీ గ్రామ సర్పంచ్ వడ్ల శోభా పరమేశ్వర్...
- గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకటలక్ష్మి...

నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ భాగంగా వికారాబాద్ జిల్లా నవపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో విస్తృతంగా పనులకు శ్రీకారం చుట్టారు. లింగంపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్ గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటలక్ష్మి వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ. ప్రజలకు ఉపయోగపడే అన్ని విషయాల గురించి పొందు పరచుకుంటూ. గ్రామంలో ప్రతి కాళీ స్థలాన్ని శుభ్రం చేసుకోవాలంటూ కాళీ ప్లాట్లు ఉన్న యజమానులకు హెచ్చరించారు. అదేవిధంగా వడ్ల శోభ పరమేశ్వర్ మాట్లాడుతూ. మన గ్రామంలో పెద్ద మనుషులు యువకులు యువత. మహిళలు నాతోటి అక్కచెల్లెళ్లకు. మా ప్రియమైన ఓటర్ దారులకు. 99 రోజుల ప్రజా పాలన భాగంగా గ్రామం మొత్తానికి. కార్యచరణలో అందరూ సహకరించాలని. ఆమె కోరారు. అందరూ సహకరిస్తేనే మన గ్రామం అభివృద్ధి పడుతుందని. ప్రజలను వేడుకున్నారు. మీరు సహకరిస్తేనే రానున్న రోజుల్లో వచ్చే పథకాలు వచ్చే నిధులు నేను ఇచ్చిన మాట ప్రకారం నా గ్రామాన్ని

అభివృద్ధి చేసుకోవడానికి లింగంపల్లి గ్రామ ప్రజలంతా నాకు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్. గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటలక్ష్మి. ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్. వార్డు సభ్యులు. గౌతమీ శంకర్ గౌడ్ మల్లమ్మ మానయ్య. కాంతి పాండు. గోవింద్ రెడ్డి.కండ్లపల్లి పాండు. తలారి పాండురంగం.

ఘనంగా రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు

- వేద పండితుల ఆశీర్వచనంతో కూడిన జన్మదిన శుభాకాంక్షలు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్ర మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత యాదవ్ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తనయుడు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ విల్లాస్ నివాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సభ్యులు, అభిమానులు.. ప్రతిఒక్కరూ విచ్చేసి యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ని గజమాలలతో, శాలువాలతో సత్కరస్తూ.. పూలబొకేలను బహుకరిస్తూ.. ఆత్మీయతతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదిస్తూ.. హృదయపూర్వకంగా నిండుమనస్సుతో రాగం అనిరుధ్ యాదవ్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలు మాట్లాడుతూ.. ప్రజాసేవే లక్ష్యంగా తండ్రికి తగ్గ తనయుడిగా అభివృద్ధి మార్గంలో మమ్మల్ని నడిపిస్తున్న ఆశయాల యువనేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రాగం అనిరుధ్ యాదవ్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు నవ్వుతూ.. ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆ భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం స్వీకరించి జన్మదిన వేడుకలను జయప్రదం చేశారు.



మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేణారెడ్డి సేవలు అభినందనీయం

- ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొప్పుల వేణారెడ్డి రైతులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మార్కెట్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేధిత లక్షాదిలతో కలిసి వేణారెడ్డితో పాటు డైరెక్టర్లను పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంతో పాటు తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాల నుండి వచ్చే రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పాలకవర్గం ఉత్తమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా కొప్పుల వేనారెడ్డి పదవి చేపట్టిన వెంటనే ఐదు రూపాయలకు అన్నపూర్ణ భోజనంతోపాటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మార్కెట్ కు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఉచితంగా ప్రతిరోజు అల్పాహారం కూడా పంపిణీ చేయించడం గర్వకారణమన్నారు. రానున్న

రోజుల్లో ఎన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ముక్రం, డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు సాంకేతికతతో ముందుకు సాగాలి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

శాస్త్ర, సాంకేతికతలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని చైర్మన్ సిహెచ్.ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిటీ టాలెంట్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. విద్యార్థులు మానవ శరీరం పనిచేసే విధానం, పల్లెటూరు, పట్టణం ఎలా వుంటుంది, గురుత్వాకర్షణ బలం, సంస్కృతి సంప్రదాయాలు, బొమ్మల కొలువు వంటి అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాలపై దృష్టి ఉంచి పరిశోధనలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఎలైట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వి కిరణ్ కుమార్, సిటీ టాలెంట్ స్కూల్ హెచ్ఎం మురళీధర్, న్యూ విజన్ హై స్కూల్ హెచ్ఎం. సుకృత రెడ్డి ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

- బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్

చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త

ప్రతి ఒక్కరూ శ్రీశ్రీశ్రీ భవాని రామ లింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని తిదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ,కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు

దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి,కోండల్ నాయక్, నిరంజన్ గౌడ్,శీమర్ల క్రిష్ణ యాదవ్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్,గడ్డం శేఖర్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన రాచకొండ శ్రీనివాస్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా కొప్పుల వేణారెడ్డి పదవీకాలం సంవత్సరం పూర్తయిన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కొప్పుల వేణారెడ్డి ని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ బైరు శైలేందర్, రాచకొండ శ్రీనివాస్ రుద్రంగి రవి లు శాలువాలతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా కొప్పుల వేణారెడ్డి పదవీకాలం సంవత్సరం పూర్తయిన సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మోరిశెట్టి లక్షాది, రాచకొండ శ్రీనివాస్ ,జూలకంటి నాగరాజులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- సామజికంగా, ఆర్థికంగా మహిళలు ఎదిగినప్పుడే సమాజం బాగుంటుంది. - మహిళలకు అవకాశం ఇస్తే ఏ రంగంలో అయినా రాణిస్తారు. - విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారు.- కాకతీయ రాజులను ఎదిరించిన సమ్మక్క సారలమ్మలే మనకు స్ఫూర్తి.- భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మే మనకు ఆదర్శం. - మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.- కోటి మంది మహిళలను కోటిశ్వరాలను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం. - నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సతీసమేతంగా కలిసి పాల్గొని, రిటైర్డ్ మహిళా ఉద్యోగుల ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న బాలు నాయక్ఏ దేశంలో అయితే మహిళలకు సమానత్వం, సాధికారత లభిస్తుందో ఆ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రిటైర్డ్ ఉద్యోగుల మహిళా మణులందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఏ సమాజంలో అయితే మహిళలు సామజికంగా, ఆర్థికంగా ముందడుగు వేస్తారో ఆ సమాజం అభివృద్ధి చెందుంతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలను గౌరవించాలని అనేక పోరాటాలు జరిగాయాని తెలిపారు. మన దేశంలో సావిత్రి భాయి పూలె, రాష్ట్రంలో దుర్గా భాయ్ దేశ్ ముఖ్ వంటి వారు మహిళలు బాలికల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని వెల్లడించారు. కాకతీయ రాజులకు ఎదురు తిరిగిన వీరవనితలు సమ్మక్క, సారలమ్మ లను స్ఫూర్తిగా తీసుకోవాలని, తన భూమిని

కాపాడుకోవడం కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు అవకాశం ఇస్తే ఏదైనా సాధిస్తారని అన్నారు. మహిళా సాధికారతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. రాష్ట్రంలో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాలు మహిళల పేరుమీదనే ఉన్నాయని అన్నారు. మహిళా సంక్షేమని ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి వంటి అనేక పథకాలు అందిస్తుందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని తెలిపారు.

మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ యూనిట్లు, పౌల్ట్రీ ఫామ్ లు, ఇతర చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని,విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు పారిశ్రామికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు ందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ను సన్మానించిన చైర్పర్సన్

దేవరకొండ నీలగిరి వార్త

మహిళలు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పురుషులకు దీటుగా మహిళలు రాణించాలని దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని పురపాలకలో మంగళవారం ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో 5వ వార్డు కౌన్సిలర్ నేనావత్ సుకన్య సేవ్యనాయక్ ను శాలువతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాల్లో బీసీలు గిరిజనులు హరిజనులు బడుగు ముస్లిం మైనారిటీ బలహీనవర్గాల మహిళలు రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఎంతోమంది రాజకీయాల్లో రాణిస్తున్నారని తెలిపారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట

సమాజంలోని అన్ని వర్గాల మహిళలు విద్యనభ్యసించాలనే తలంపుతో పాఠశాలను ఏర్పాటు చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలు సాదిద్దామని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది మాజీ కౌన్సిలర్ వూర గాయత్రి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నరసింహ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీలకు విద్యను అందించిన గొప్ప మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. విద్యనే కాకుండా సామాజిక రుగ్మతాలను రూపుమాపడానికి, బాల్య వివాహాలను, సతీసహ గమనాన్ని,అంటరానితనాన్ని, వరకట్నాన్ని అరికట్టడంలో ఈమె పాత్ర ఎనలేనిది అని అన్నారు. సావిత్రిబాయి పూలె త్యాగాలను భవిష్యత్ తరాలకు అందచేయాల్సిన బాధ్యత మనందరి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి

నారాయణ గౌడ్, నిద్ర సంపత్ నాయుడు, చిలువేరు నరసింహారావు, కందాల భాస్కర్,గుండు కల్పన, పోతరాజు నరసయ్య, సముద్రాల రాంబాబు, బత్తుల దశరథ, మిట్ట కోల యుగంధర్, తండు సతీష్ గౌడ్, బడుగు లక్ష్మీనారాయణ, భీమన్న పెల్లి వెంకటేశ్వర్లు, దోరపల్లి రవి, బైరు విజయ్ కృష్ణ, బండ పెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ నీలగిరి వార్త

ఆధ్యాత్మిక చింతనను అనుకరిస్తూ భగవంతుని యొక్క అనుగ్రహం పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలోని శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకటంపేట (తిదేడు) మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం హాజరై తిలకిస్తున్నానని తెలిపారు ప్రజలందరిపై భగవంతుని యొక్క ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లేపల్లి గ్రామంలో ప్రగతి పాలన ప్రణాళిక

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రగతి పాలనా ప్రణాళికలో భాగంగా మంగళవారం గ్రామ సర్పంచ్ సెక్రెటరీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి పారిశుద్ధం ప్లాస్టిక్ నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొట్టే లక్ష్మీప్రసన్న యాదయ్య మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతకు సహకరిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సెక్రెటరీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అశోక్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చదివిన చదువులకు పరీక్షలే తార్కానంగా నిలుస్తాయని అశోక్ సేవా ట్రస్ట్ ఫౌండర్ మిరియాల అశోక్ వారి కుమార్తె సుధీర్తి అన్నారు. చందంపేట మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలు కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా మండలంలోని చందంపేట హైస్కూల్, చందంపేట కస్తూర్బా గాంధీ , పెద్దమునిగల్ హై స్కూల్, నేరడిగోమ్ము హై స్కూల్, చిత్రియాల హై స్కూల్ లలో విద్యార్థులకు అందించి మాట్లాడారు. తామిచ్చే ఈ చిన్న సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సన్నద్ధమవుతూ ప్రతి విద్యార్థి తాను మొదటి స్థానంలో ఉండేందుకు సంకల్పించుకొని పరీక్షలకు హాజరై పాజిటివ్ ఆలోచనలతో పరీక్షలను వ్రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందంపేట హెచ్ఎం సిహెచ్ రామలింగయ్య, చిత్రియాల ఇన్చార్జి హెచ్ఎం మల్లేశ్వర్ నాయక్, చందంపేట హెచ్ఎం లీలారాణి, చందంపేట కస్తూర్బా గాంధీ పాఠశాల ఇన్చార్జి ఎస్ఓ. జ్యోతి, పెద్దమునిగల్ హెచ్ఎం ఎస్ దామోదర్ రెడ్డి , నేరడుగోమ్ము హెచ్ఎం శ్రీను ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేపాల పశువైద్య అధికారి డాక్టర్ బి. మమతకు ఘన సత్కారం..

- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ బి. మమత
- మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా ఉద్యోగిగా గుర్తింపు
- పశుసంవర్ధక రంగంలో సేవలకు గాను అవార్డు..
- రేపాల గ్రామపశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అధికారి
- గ్రామీణ ప్రాంతంలో పశువైద్య సేవలకు ప్రశంసలు
- మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ అభివృద్ధికి మార్గదర్శకులవుతున్నారు.

జిల్లా ఎస్పీ నరసింహ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా ఉద్యోగులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామ పశు వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న పశు వైద్యఅధికారి డాక్టర్ బి.మమత ప్రత్యేక అవార్డుకు ఎంపికయ్యారు.ఈసందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా డాక్టర్ బి. మమత అవార్డు స్వీకరించారు. పశువుల ఆరోగ్య

సంరక్షణలో కృషి చేస్తూ రైతులకు, పశు పాలకులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈఅవార్డు అందించారు. గ్రామీణప్రాంతంలో పశుసంవర్ధక రంగ అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తున్న డాక్టర్ బి. మమత సేవలను ఈసందర్భంగా పలువురు ప్రశంసించారు. మహిళలు ప్రతి రంగంలో ముందుండి సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు.

పశువుల ఆరోగ్యరక్షణకుఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం

- డాక్టర్ బి. మమత ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం..
- రైతుల ఆర్థిక బలానికి పశువుల ఆరోగ్యం ఎంతో ముఖ్యం..
- గ్రామసర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ సర్పంచ్..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా గాలికుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని పశువులకు వ్యాధులు రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా టీకాలు వేయడంతో పాటు పశుపాలకులకు పశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమాన్ని పశువైద్య అధికారి డాక్టర్ బి. మమత తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు. రైతులు తమ పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అలాగే రేపాల గ్రామంలో (మార్చి 10 నుండి16వ తేదీల వరకు) సీతనాగారం(17నుండి 20వ తేదీల వరకు) జగన్నాధపురం (23 నుండి 28వ తేదీ వరకు) నరసింహుల గూడెం (30 నుంచి ఏప్రిల్ 04వ తేదీ వరకు) విజయ రాఘవాపురం(ఏప్రిల్ 06 నుండి09వ తారీకు వరకు) శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈకార్యక్రమానికి,రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, పాల్గొని ఆయన మాట్లాడుతూ,రైతుల అభివృద్ధిలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తుందని, పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో కొనసాగడం ఆనందకరమని తెలిపారు.ఈకార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, ఎల్ ఎస్ ఏ ప్రమీల,గోపాలమిత్ర శీను గ్రామ ప్రజలు పశుపాలకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

10 లీటర్ల సారాయి పట్టివేత

దేవరకొండ నీలగిరి వార్త

నాటు సారా అమ్మిన తయారు చేసిన చట్టపరంగా చర్యలు చేపడతామని దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ అన్నారు.ఎక్సైజ్ జిల్లా ప్రొహిబిషన్ అధికారి ఆదేశాల మేరకు కొండ మల్లేపల్లి మండలం లో నీ పన్ని తండా గేట్ వద్ద రూట్ వాచ్ చేస్తున టైం లో ఒక యాక్టివా స్కూటీ తో వస్తున్న ఒక వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా 10 లీటరు ల సారా కల్గిన డబ్బా తో పట్టుబడ్డాడు అని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ సోదాల్లో ఎక్సైజ్ ఎస్సై లు నర్సింగ రావు , నరసింహ, వీరబాబు అలాగే కానిస్టేబుల్లు కృష్ణ, పృథ్వీ, కృష్ణ , రాము కృష్ణ , బాను వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి గ్రామపంచాయతీలో ప్రగతి ప్రణాళిక

దేవరకొండ నీలగిరి వార్త

ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు మైనంపల్లి గ్రామంలో ఉన్న డ్రైనేజీలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయించటం జరిగింది. అదేవిధంగా గ్రామంలో చెత్తను రోడ్డుపై వేయమని. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటాము అని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్. సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్రరాంసింగ్ నాయక్.ఉప సర్పంచ్ లాలూ నాయక్.వార్డు సభ్యులు సునీత బద్దు. కిషన్ నాయక్.సంతు వెంకట్.స్నేహ వినోద్.పంచాయతీ కార్యదర్శి అంబెడ్కర్. ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి. జగదీష్. అంగన్వాడీ టీచర్ కమలమ్మ. గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

తాడువాయి గ్రామంలో రెండొవ మహిళా డాక్టర్,గా: మాతంగి శైలజ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన మాతంగి జయరాం కుమార్తె మాతంగి శైలజ తన చిరకాల కాంక్ష అయినా డాక్టర్ చదువు చదవాలి అనే లక్ష్యాన్ని చేరుకోవటం,తన తల్లి,తండ్రి కోరిక నెరవేరటం ఎంతో హర్షించదగిన విషయం అని వారు అన్నారు,మన తాడువాయి గ్రామంలో రెండొవ మహిళా డాక్టర్ గా,ఎంబీబీఎస్ పట్టా తీసుకోవటం ఎంతో శుభపరిణామం అని సామాజిక కార్యకర్త మాతంగి అంబేద్కర్, సంతోషం వ్యక్తం చేసినారు, గ్రామంలో మొదటి మహిళా డాక్టర్ మాతంగి రజిత ను స్ఫూర్తి గా తీసుకొని రాబోయే కాలంలో ఎం.ఎస్.కూడా పూర్తి చేయాలనీ,పేదప్రజలకు అండగా ఉండాలి అనే సంకల్పంతో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని అయినా సావిత్రి బాయ్ పూలే వర్ధంతి సందర్భంగా నేను ఎంబిబిఎస్,పట్టా ను తీసుకోవటం ఎంతో గర్వంగా ఉన్నది అని పట్టా గ్రహీత మాతంగి శైలజ సంతోషం వ్యక్తం చేసినారు ఈశుభసాందర్భంలో గ్రామంలోని పెద్ద నాన్న మాతంగి పుల్లయ్య,పెద్దమ్మ అంకమ్మ,బాబాయ్ మాతంగి బసవయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచారకార్యదర్శి,మరియు గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులుమరియు బంధువులు,ప్రజలు,ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య,తాడువాయి హర్షం వ్యక్తం చేసినారు.

తాళ్ల మల్కాపురం విద్యార్థులకు ట్రైనింగ్ ఆఫ్ స్కూల్

నీలగిరి వార్త గరిడేపల్లి .మార్చి 10

గరిడేపల్లి మండల పరిధిలోని ట్రైనింగ్ ఆఫ్, స్కూల్,ర్యక్రమంలో భాగంగా (యశీ పి యు పి ఎస్), తాళ్ల మల్కాపురం విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సమీప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీతవారిగూడెం ను సందర్శించనైనది. జడ్పి పి హెచ్ ఎస్, కీతవారిగూడెం ప్రధానోపాధ్యాయురాలు ముప్పాళ్ళ.సువర్ణ మేడం మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్శనలో భాగంగా ఉన్నత పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులను సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం తో పాటు ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణాన్ని పరిశీలించనైనది. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు. చత్రు నాయక్ జడ్పీహెచ్ఎస్, కీతవారిగూడెం ప్రధానోపాధ్యాయురాలు ముప్పాళ్ళ.సువర్ణ (యం పి యు పి ఎస్ తాళ్ల మల్కాపురం ప్రధానోపాధ్యాయులు నూకల.సైదిరెడ్డి ఉపాధ్యాయులు మరియు(సి ఆర్ పి) లు పాల్గొనడం జరిగింది.

మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన సూపర్వైజర్ పట్టణ అంగన్వాడీ టీచర్లు

దేవరకొండ నీలగిరి వార్త

బాలికల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆడపిల్లల వివక్షతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి మహిళా అభివృద్ధికి కృషి చేస్తూనే బేటి పడావో బేటి బచావో అన్న నినాదానికి తోడ్పాటు అందిస్తున్న దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లను దేవరకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్స్, పట్టణ అంగనవాడి టీచర్లు మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్స్ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కృషి చేయాలని మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడీ, టీచర్స్ లు పాల్గొన్నారు.

కాయితి బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త

చింతపల్లి మండలంలోని (తీదేడు) వెంకటంపేట శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను మంగళవారం మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి వారి సోదరుడు కాయతి బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులు ఆహ్వానించి శాలువాతో సన్మానించి అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాయితి జితేందర్ రెడ్డి తనకు అత్యంత సన్నిహితుడని సోదర సమానుడని అన్నారు. ఆయన కుటుంబంతో అనేక సంవత్సరాలుగా విడదీయరాని బంధం ఉందని తెలిపారు.అతను తన వెంట అనేక సంవత్సరాలుగా తనకోసం పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆ కుటుంబ సభ్యులందరికీ తాను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు

- జర్నలిస్టుల పక్షాన పోరాడుతుంది
- త్వరలో భారీగా రాష్ట్ర మహాసభలు
- రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదే అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. సోమవారం హైదరాబాద్ లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్, పలువురు జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరికి మామిడి సోమయ్య సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫెడరేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని స్పష్టం చేశారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాల్లో పర్యటించి సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని జిల్లాల మహాసభలు త్వరితగతిన పూర్తి చేసి త్వరలో రాష్ట్ర మహాసభ భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే

స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ లో మరో పార్కు కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణం రోజురోజుకు విస్తరిస్తూ జనాభా అంతకు అంత పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని సుందరీ కరణతో పాటు ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో మరో పార్కు నిర్మించడానికి స్థల సేకరణను మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే అధికారులతో స్థల పరిశీలన చేశారు . పట్టణంలోని ఆరో వార్డులో ప్రభుత్వ స్థలాలను పరిశీలించి పార్కుకు అనుకూలమైనటువంటి స్థలాన్ని ఎంత మేరా అవసరమో పరిశీలించారు.

హలో బహుజన చలో బడంగ్ పేట

- మాన్యశ్రీ కాన్సురామ్ గారి 92వ జయంతి సందర్భంగా
- ఈనెల 15న జరిగే బహుజన రాజ్యాధికార యుద్ధభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి
- బహుజన విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:మండలకేంద్రంలోని బహుజన విద్యార్థిసంఘంరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి వీరన్న స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,హలో బహుజన చలో బడంగ్ పేట,ఈనెల 15వ తారీఖున బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, మాన్యశ్రీ కాన్సిరాం గారి 92వ జయంతి సందర్భంగా మున్సిపల్ గ్రౌండ్ బడంగ్ పేట, నందు సాయంత్రం 5:00 గంటలకు నిర్వహించేబహుజన రాజ్యాధికార యుద్ధభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఈ సభకు అన్ని వర్గాల మేధావులు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు కాన్సిరాం, గారి అభిమానులు, అత్యధిక సంఖ్యలో తరలిరావాలని ఈసందర్భంగా కోరారు.

ఛలో చౌటుప్పల్

నాంపల్లి నీలగిరి వార్త మార్చి 10,

హలో బహుజన్ చలో చౌటుప్పల్ బహుజన రాజ్యాధికార యుద్ధభేరి శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ కొయ్యలగూడెం చౌటుప్పల్ ఈనెల 15న ఆదివారం కాన్సిరాం జన్మదినం బహుజనుల పండుగ దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని బీఎస్పీ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి పూదరి ధనుంజన్ ఒక ప్రకటనలు తెలిపారు.

మానసిక ఒత్తిడి వీడి పరీక్షల్లో విజయం సాధించాలి

- విద్యార్థులు పరీక్షల పట్ల భయం విడాలి.....
- మానసిక,వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగాండ్ల రాజశేఖర్.....

మునగాల:పదోతరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మానసిక, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ సూచించారు. మంగళవారం బాలాజీనగర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'జయంబు నిశ్చయంబురా' అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా చదివినప్పుడే ఫలితాలు బాగుంటాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల చివరి దశలో అనుసరించాల్సిన విద్యా మెళకువలను విద్యార్థులకు నేర్పించారు.ఈకార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ డబ్ల్యు ఓ నాగజ్యోతి, నాగేశ్వరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అమరారపు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోదాడలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లిన ఆయన, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభిరామ్, పలువురు నాయకులు శ్రీనివాస్‌కు ధైర్యం చెప్పారు. మొదటిసారి తన ఇంటికి వచ్చిన సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డిని శ్రీనివాస్ శాలువా పూల బొకే తో సన్మానించారు.

పెన్షనర్ల సంఘ భవనంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షం.....

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:ప్రతి కుటుంబంలో మహిళలకు సముచిత గౌరవం, గుర్తింపు లభించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని పలువురు మహిళ ప్రజా ప్రతినిధులు, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఉపాధ్యక్షురాలు భ్రమరాంబ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, నేడు మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో సమానంగా ముందంజలో ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో సైతం ప్రజా ప్రతినిధులుగా రాణిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు భూక్య తిరుపతమ్మ, రైతు కూలీల మేస్త్రి పద్మావతి, పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలమ్మ, వెంకమ్మలను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి సౌజన్యంతో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ, శోభారాణి,లక్ష్మీ సామ్రాజ్యం, మాజీ కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి, పద్మ,తిరుపతమ్మ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువులో నీళ్లు తాగుతుండగా కరెంట్ షాక్ గురై 23 గొర్రెలు మృతి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 10

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన చింతకాయల అరుణ్ కుమార్ అనే గొర్రెల కాపరి మంగళవారం గ్రామ సమీపంలో తన గొర్రెలను మేపుతూ కొక్కిరేణి చెరువులో నీటిని తాపేందుకు తీసుకువెళ్లగా అప్పటికే చెరువులో వ్యవసాయ మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్ నీళ్లలో పడి చెరువు నీటిలో విద్యుత్ సరఫరా అవుతుండగా మంచినీళు తాగుతున్న 23 గొర్రెలు విద్యుత్ శాఖకు గురై మరణించాయి, మరణించిన గొర్రెల విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని గొర్రెల కాపరి చింతకాయల అరుణ్ కుమార్ విలపిస్తూ తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు,

మునుగోడులో సాగు, త్రాగునీటి గోస తీరాలి

- ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్: భాస్కర్

చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 10 :

మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్గొండ జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ పిలుపునిచ్చారు . తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డితో మంగళవారం ఇ ఎల్ వి భాస్కర్ తో కలిసి మునుగోడులో నెలకొన్న సాగునీటి, త్రాగు నీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జుర్రీజ భాస్కర్ గారు మాట్లాడుతూ.. దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం కృష్ణారాంపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టు ల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు. వీటిపై అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల తో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.మునుగోడు ప్రాంతంలో భూగర్భ జలాలు ఫ్లోరైడ్ తో నిండి ఉన్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వనరులు లేక రైతులు పంటలు పండించలేక, పండించినా గిట్టుబాటు కాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారు పేర్కొన్నారు. ఫ్లోరైడ్ నీటితో పండించే పంటలు ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. మునుగోడు ప్రజల బాబు కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో సంఘం సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సూచించారు. మండలం లోని చెరువుమాధారంలో మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా గర్వించదగ్గ మహిళగా నిలిచారని పేర్కొన్నారు. అంటరాని తనం. బాల్య వివాహాలను అరికట్టటం లో అమె చేసిన పోరాటం ను గుర్తు చేశారు. బాలికల విద్య, మహిళా సాధికారిత కోసం ఆమె చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. ఆమె నేటి తరం మహిళలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్ష, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి, కొదమగుండ్ల స్వామిదాసు, గెల్లా గిరి, గెల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల గ్రంథాలయం ప్రారంభం, కార్టూనిస్ట్ పి.శంకర్ పుస్తకాలు అందజేత

- నేలకొండపల్లి
- స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ను ప్రారంభించారు....

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం....

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన పదో తరగతి 1989 నాటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సేకరించిన రూ.1.70 లక్షలతో భక్తరామదాసు స్మారక గ్రంథాలయం ను ఏర్పాటు చేశారు. ఈ గ్రంథాలయంలో మొత్తం 2500 పుస్తకాలను సిద్ధంగా ఉంచారు. రిటైర్డ్ అసిస్టెంట్ కలెక్టర్ గండికోట భాస్కర్, పూర్వ విద్యార్థులు కలిసి అట్టహాసంగా ప్రారంభించాడు. కారూనిస్ట్ పి.శంకర్ సతీమణి జీ. మంగ స్థానిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కావటంతో ఆయన పెద్ద మొత్తంలో పుస్తకాలను అందించారు. ఈ మేరకు ఆయన సతివంణ్ చేతుల మీదుగా సిద్ధ హాకులకు అందించారు.జాతీయ నాయకులు చిత్రాలను తను గీసిన చిత్ర పటాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడారు... పూర్వ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయం ఏర్పాటు చేయటం అభినందనీయం

ఉన్నారు. వీరి స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు కూడ సేవ కార్యక్రమాలు దేవబ్దాలని సూచించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, సర్పంచ్ వెంకటలక్ష్మి, వార్డు సభ్యుడు వంగవీటి పవన్. పూర్వ విద్యార్థులు లేదా నరసింహారెడ్డి, పుల్లారావు, పాల్గొన్నారు..

మండ్రాజుపల్లి గ్రామంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామంలోని బొర్రా వెంకయ్య ఇంటి దగ్గర ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సేవ సంస్థం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇద్దరు హోమియో వైద్యులు,10 మంది సిబ్బంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని సుమారుగా 50మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇటువంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినందుకు ఈ సంస్థకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎర్రగుంట పీహెచ్‌సీలో ఉచిత స్పెషలిస్ట్ వైద్య శిబిరం

- 205 మంది రోగులకు వైద్య పరీక్షలు
- -ఉచిత మందుల పంపిణీ:-పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక

అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 10, నీలగిరి వార్త న్యూస్:-

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – 99 రోజుల హెల్త్ మిషన లో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ూఒజ)లో నిర్వహించిన మెగా ఉచిత స్పెషలిస్ట్ వైద్య శిబిరం విజయవంతమైంది,ఈ శిబిరం పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక పర్యవేక్షణలో జిల్లాలోని ప్రముఖ స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని రోగులకు క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించారు,

ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ:-

ఎర్రగుంట మరియు పరిసర గ్రామాల నుండి ఈరోజు మొత్తం 205 మంది రోగులు ఈ శిబిరానికి తరలివచ్చి ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

విభాగాల వారీగా చికిత్స పొందిన రోగుల వివరాలు:

శిబిరానికి వచ్చిన మొత్తం 205, పురుషులు 61,స్త్రీలు మరియు పిల్లలు 144,మంది రోగులకు వివిధ విభాగాల్లో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు,స్త్రీ సంబంధిత వ్యాధులు (+ఎఅవషశీశ్రీశీస్త్రఎ): డాక్టర్ వాసంతి:– 16 మంది చిన్నపిల్లల, వైద్యం (ూఖవఎఱ్ఖ్‌తీఱఎం): డాక్టర్ సాధన :– 6 మంది, కంటి సంబంధిత పరీక్షలు, (ూజూఖ్ష్ట్రఖ్ఖ్ఖశ్రీఎశీశ్రీశీస్త్రఎ): డాక్టర్ రచన: – 23 మంది ఎముకల సంబంధిత వ్యాధులు (ూతీఖ్ఖశీజూఖవఎఱఎం): డాక్టర్ దినేష్: – 29 మంది జనరల్ మెడిసిన్: డాక్టర్ గోపి: – 57 మందిమధుమేహం మరియు రక్తపోటు వ్యాది 74మొత్తం: 205 మంది కీ ఉచిత పరీక్షలు మరియు వైద్య పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులను పూర్తిగా

ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది,అలాగే, అవసరమైన వారికి రక్త పరీక్షలు, బీపీ మరియు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు,

ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ:-

ప్రజల చెంతకే నిపుణులైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామనిఈ శిబిరాన్ని ఎంపీడీఓ మహాలక్ష్మి,ఎంపీవో సందర్శించినారు,ఈ శిబిరం విజయవంతానికి సహకరించిన స్థానిక నాయకులు రమణ, పెద్దిరెడ్డి గూడెం సర్పంచ్ నాగభూషణం,ఉప సర్పంచ్ నరేష్,మరియు స్పెషలిస్ట్ వైద్యులకు, పీహెచ్‌సీ సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలు కు ఆశా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

సావిత్రి బాయి పూలే కి నివాళులు అర్పించిన మారిశెట్టి వెంకటేశ్వరరావు!!

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమానికి యమ్ ఆర్ పి యస్ మండల అధ్యక్షుడు మాదాసు ఆదాం అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- నీల నాగరాజు
- బీసి సంఘం జిల్లా అధ్యక్షులు..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి 129 వర్ధంతి సందర్భంగా బీసి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సావిత్రిబాయి పూలేని సామాజికంగా చదువుల తల్లిగా కొలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఆమె ఒక విప్లవ నాయకురాలు సంఘసంస్కర్త.భారత దేశంలో మహిళా సాధికారత ప్రతిరూపం. సావిత్రిబాయి పూలే విద్యారంగానికి మరియు సామాజిక న్యాయంగానికి చేసిన విశిష్ట సేవలకు విద్యామాతగా కీర్తించబడ్డారు.ఆమె తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి కఠినమైన సామాజిక నిబంధనలు మరియు పక్షపాతాలను ధిక్కరిస్తూ భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసింది. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే 1848 లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించింది.అది భారతదేశంలోని మహిళల విద్య కోసం ప్రారంభించిన సాహసోపేతమైన అడుగు అని అణిచివేతకు వ్యతిరేకంగా విద్యని విముక్తి సాధనంగా స్వీకరించాలని కోరుతూ అట్టడుగు వర్గాలను ప్రేరేపించడానికి ఆమె శక్తివంతమైన రచనలను,కవిత్వాలను రచించారు.
మహిళలకు విద్య నిషిద్ధమని భావించిన కాలంలో సావిత్రిబాయి బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ప్రారంభించడం ద్వారా వారి కోసం సమాజంలో విద్యా అందరి హక్కు అని తెలియపరిచారు. సామాజిక నిబంధనలను ధిక్కరించింది మరియు విపరీతమైన వ్యతిరేకతను

ఎదుర్కొంది కానీ తన లక్ష్యంతో స్థిరంగా ముందుకు కదిలింది.మీరు ఒక పురుషునికి విద్యానందిస్తే మీరు ఒక వ్యక్తికి విద్యను అందిస్తారు.కానీ మీరు ఒక స్త్రీకి విద్యను అందిస్తే, ఒక కుటుంబాన్ని మరియు దేశాన్ని విద్యావంతులను చేస్తారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు,ప్రధాన కార్యదర్శి కుంబాల లక్ష్మణ్ యాదవ్,ఎన్. దయాకర్,జబ్బార్ నాయక్,వినోద్ నాయక్ ,ప్రవీణ్,సురేష్,అర్చన,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి మృతి పట్ల షబ్బీర్ అలీ సంతాపం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రామారెడ్డి మాజీ జెడ్పిటిసి, పోసానిపేట వాస్తవ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ దురదృష్టకర వార్త తెలిసిన వెంటనే షబ్బీర్ అలీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మోహన్ రెడ్డి తో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పార్టీకి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు."మోహన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకుడిని మనం కోల్పోయాము. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దైవం ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.



ముగ్గురు చిన్నారుల హత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురైన షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో జరిగిన హృదయ విదారక ఘటన అందరినీ కలచివేసింది. కన్నతండ్రే కాలయముడై అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులు షిఫత్, ఆయాత్, మరియం, లను చెరువులో పడేసి హత్య చేసిన ఘటన పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ అమానుష ఘటన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని తీవ్రంగా కలిచివేసింది.బాధిత తల్లిని ఓదార్చిన షబ్బీర్ అలీఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే షబ్బీర్ అలీ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన ముగ్గురు బిడ్డలను కోల్పోయి విలపిస్తున్న తల్లిని చూసి ఆయన కూడా భావోద్వేగానికి గురయ్యారు. ఆమెను ఓదార్చుతూ ధైర్యం చెప్పే సమయంలో ఆయన కళ్లు చెమ్మగిల్లాయి.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ఒక మనిషి ఇంత క్రూరంగా ఎలా ప్రవర్తిస్తాడు? కన్నబిడ్డలను చంపుకోవ డానికి మనసెలా ఒప్పింది? ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు, మానవత్వానికే తలవంపులు అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు విన్నపం చేశారు దయచేసి మన చుట్టుపక్కల ఎవరైనా ఆకలితో అలమటిస్తుంటే ఆర్థిక ఇబ్బందులు ఉంటే మనకు తోచినంత మనం సహాయం చేయాలి అలాంటప్పుడు ఇలాంటి సంఘటనలను మనం అడ్డుకోవచ్చు అన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందిస్తూ ఆయన పలు హామీలు ఇచ్చారు.బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఆ తల్లికి జీవనోపాధి కోసం కాంట్రాక్ట్ ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే

కాకుండా ఒక మనిషిగా, ఒక తండ్రిగా స్పందించిన షబ్బీర్ అలీ తీరు కామారెడ్డి ప్రజలను కదిలించింది.ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే నాయకుడు ఉండటం మా అదృష్టం అంటూ స్థానికులు ఆయనను ప్రశంసిస్తున్నారు.

ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

- నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి
- రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రతి ప్రభుత్వ కార్యాలయం నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో ఘనంగా ఆరోగ్య పూజ - అన్నప్రసాద వితరణ

- అమ్మ భగవాన్ ఆశీస్సులతో సేవా కార్యక్రమం: ఆలయ ఇంచార్జ్ ఎర్రం విజయ్ కుమార్ గుప్తా

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

స్థానిక శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో నేడు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పవిత్ర ఆరోగ్య పూజ అనంతరం భక్తులకు భారీస్థాయిలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ ఇంచార్జ్ ఎర్రం విజయ్ కుమార్ గుప్తా పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో, భక్తిభావంతో కొనసాగింది. జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదానంకామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారి మనవడు, మాస్టర్ మద్ది ఈషా చంద్ర రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈషా చంద్ర రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ వారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. విజయ్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో సేవా యజ్ఞంఆలయ ఇంచార్జ్ ఎర్రం విజయ్ కుమార్ గుప్తా స్వయంగా ఈ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయనతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ పవిత్ర సేవలో పాల్గొనడం విశేషం. సుమారు 300 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆరోగ్య పూజను దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ముఖ్య అంశాలు: లి ఆధ్యాత్మికం: లోక కల్యాణం కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య పూజ. లి సేవ: భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాద వితరణ. లి ఆశీస్సులు: అమ్మ భగవాన్ దివ్య కృపతో సాగిన పుణ్యకార్యం. చివరగా, "లోక సమస్తా సుఖినో భవంతు" అనే నినాదంతో, భక్తులందరికీ శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ శరణం వేడుకుంటూ కార్యక్రమం మంగళప్రదంగా ముగిసింది.

బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 115 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు!

- మహిళా శక్తి సమాజ ప్రగతికి మూలాధారం! సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం -కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
- మహిళలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా,విద్యా,ఉద్యోగ,క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ఎదగాలి-పాలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

115 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడ సంఘ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి, స్విట్ల పంపిణీ చేసారు. అనంతరం మహిళా సోదరీమణులను బీసీ సాధికారిత సంఘం నేతలు ఘనంగా సన్మానించారు అనంతరం జరిగిన సమావేశంలో కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ మహిళా శక్తి సమాజ ప్రగతికి మూలాధారమని, సమాజాభివృద్ధిలో మహిళలే కీలకమని, మహిళలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా, క్రీడారంగంతో పాటు అన్ని రంగాల్లో ఎదగాలని, మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, లక్ష్యంగా భావించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి మహిళలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వాలను కోరారు. ఆనాడు మహాత్మా గాంధీ చెప్పిన విధంగా మహిళల్లో ధైర్య సాహసాలు,శక్తి సామర్థ్యాలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాలని కొండ దేవయ్య పటేల్ అన్నారు.

పొలాస నరేందర్ ఇంచార్జీ ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ సమాజంలో సగబాగమైన మహిళలు ధైర్య సాహసాలతో ముందుకెళ్ళి అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకొని తల్లి తండ్రులు, మన రాష్ట్రం, దేశం గర్వపడే విధంగా అత్యున్నత స్థాయికి చేరుకోవాలని,మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు బిల్లు అమల్లోకి తెస్తే మహిళల్లో మరింత చైతన్య మహిళల భాగస్వామ్యం అన్ని రంగాల్లో ఉండాలంటే అందుకు నిర్మాణాత్మకమైన ప్రణాళికతో పాటు ప్రభుత్వాలు కార్యాచరణను రూపొందించాలని ,ప్రధానంగా మహిళలకు నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలతో పాటుగా అన్ని విధాలుగా ప్రభుత్వాల సహాయ సహకారాలు అందించాలని నరేందర్ అన్నారు. భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు క్రాంతిజ్యోతి శ్రీమతి సావిత్రి బాయి పూలే వర్ధంతి

సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారు మహిళా అభ్యుదయం కోసం, మహిళల హక్కుల కోసం చేసిన ఉద్యమాల గురించి రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్, మారం కుమార్, గాదె శ్రావంతి,మారుపాక జల,పోసు మంజుల, బాలక్ష్మి,కల్యాణి, జ్యోతి, బాబాయి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు మాజీ కౌన్సిలర్ జిల్లా అధికార ప్రతినిధి మారం కుమార్ బీసీ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, బీసీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గాదె స్రవంతి, మెరుగు జల జిల్లా ప్రధాన కార్యదర్శి, ఘాణవీజ బాలక్ష్మి, జూన్రా కళ్యానీ, జ్యోతి, శ్రీనిధి,బాబాయి,జిల్లా కార్యదర్శి చింతల కోటి రామస్వామి గౌడ్, బీసీ నేతలు కనపర్తి సుధాకర్, కొణతాల తిరుపతి, తూమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి గౌడ సంగం ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్దోగాం జాతర మహోత్సవం

- అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండగ
- ముఖ్య అతిథి గా 5వ వార్డ్ కౌన్సలర్ వాసాల లావణ్య శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధిలి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి మున్సిపల్ 5 వ వార్డు నాంపల్లి గ్రామ గౌడ సంగం ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్దోగాం జాతర మహోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండగ ఘనంగా జరుపుకోవడం జరిగింది ఇట్టి పోచమ్మ బోనాల పండగకు ముఖ్య అతిథిగా 5వ వార్డ్ కౌన్సలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ మరియు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు గౌడ సంఘ నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని వీడి..బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కీలక నేత నాగుల రాముగౌడ్

- బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు సమక్షంలో పార్టీలో చేరిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరాలుగా కీలకంగా పని చేస్తున్న నాగుల రాము గౌడ్ ఇటీవల 27వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే.. కాగా కాంగ్రెస్ పార్టీనీ వీడిఈరోజు మంగళవారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రాముగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోక కాలయాపన చేస్తుందన్నారు. అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని పార్టీలో చేరానని తెలిపారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు గజనందరావు, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు పెద్ది రాజు రాంపేల్లి రాంబాబు, మెండే రాజు మణికంఠ, హరీష్, శివ తదితరులు ఉన్నారు.

మాల జంగం ఆత్మగౌరవ శంఖారావానికి పిలుపు

- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్స శ్యామ్ రావు తాలూకా రాజేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాలమేరకు
- అధ్యక్షులు అరె సత్యనారాయణ రాజన్న సిరిసిల్ల జిల్లాలిలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలోనీ సభ్యులు చిదిరే బాబు చిదిరె రాజేందర్ ప్రసాద్ సంగం అనిల్ చిదిరే రాజు లను కలిసి ఈ నెల మార్చి 15వ తేదీన ఖైరతాబాద్ సర్కిల్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మాల జంగం మహేశ్వర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాల జంగం కుల ఆత్మగౌరవ శంఖారావం కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిదిరే ప్రభు స్వామి కోశాధికారి కందూరి సత్య లింగం వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మడి రాజలింగం మెండే మురళి కురుకుంట్ల శ్రీశైలం మెండే అనిల్ దాసరి విశ్వనాథ్ ఆరె నాగేశ్వర్ ఏర్పుల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

యధర్పూర్ గ్రామంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం

కోటగిరి, మార్చి 10, నీలగిరి వార్త ప్రతినిధి.

కోటగిరి మండలం యాద్గార్పూర్ గ్రామంలో ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాలను మంగళవారం వైద్య శిబిరాన్నితేదీ 10/03/2026 న కోటగిరి మండలం యాద్గార్పూర్ గ్రామంలో ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల పంపిణీ చేయటం జరిగింది కార్యక్రమంలో గ్రామసర్పంచ్ షేక్ గౌస్ ప్రారంభించారు,150 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పశువైద్యులు ణతీ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భూమేష్,భాస్కర్,సతీష్,పశు మిత్ర రాజేశ్,నాయకులు,పశు పెంపకందార్లు పాల్గొన్నారు. స్థానిక గ్రామ సర్పంచ్ షేక్ గౌస్ ఆయన చేతుల మీదుగా ప్రారంభం చేయటం జరిగింది. కార్యక్రమంలో గ్రామంలో ఉన్న 150 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భూమేష్,భాస్కర్,సతీష్,,పశు మిత్ర రాజేశ్,నాయకులు,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 5 వ వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ లకు సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ 5 వ వార్డు నాంపల్లి లో ముదిరాజ్ సంఘం కుల సభ్యుల ఆధ్వర్యంలో నూతన ఎన్నికైన కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ ను శాలువ తో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొజ్జ మల్లయ్య చింతకింద నర్సయ్య మరియు సంఘం సబ్యులు యూత్ నాయకులు తదితరులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

స్వంత పూచికత్తు సమర్పించిన జంగిల్ రవీందర్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు జంగిల్ రవీందర్ మంగళవారం రామక్రిష్ణపూర్ పోలీస్ స్టేషన్లో తన స్వంత పూచికత్తు సమర్పించారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల చైర్మన్ అలాగే వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంలో జరిగిన రాళ్ళ దాడిలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్. జంగిల్ రవీందర్ సహా మరో ఇరువై ఐదు మంది పై కేసులు నమోదు అయ్యాయి. అనారోగ్య సమస్యలతో ఇటీవల కోలుకున్న జంగిల్ రవీందర్ ఈ కేసు విషయంలో మంగళవారం రామకృష్ణ పూర్ పోలీస్ స్టేషన్ లో తన స్వంత పూచికత్తు సమర్పించి స్టేషన్ బెయిల్ పొందారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జె రవీందర్ మాట్లాడుతూ తము ఎలాంటి దాడులు చేయలేదని తమ పై రాళ్లు రువ్వరు అని అన్నారు.

విజేతలను అభినందించిన ఎస్.ఐ గోపతి నరేష్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో పలు విభాగాల్లో అవార్డులు సాధించారని మాస్టర్ జెట్టి కృష్ణ, గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ తెలిపారు. సోమవారం మందమర్రి పట్టణ సింగరేణి పాఠశాల మైదానంలో గెలుపొందిన విద్యార్థులకు పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, చిన్న వయసు నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని సందేశం ఇచ్చారు. క్రీడలు ఆడటం, కరాటే శిక్షణ నేర్చుకోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కుంఫు పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జెట్టి కృష్ణ ను ఎస్సై నరేష్, విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు.

రంజాన్ తోఫా కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనుల భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం మందమర్రి మండల కేంద్రంలోని ఆస్రా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు, డి.సి.సి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి లతో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 750 తోఫా కిట్లు అందిస్తున్నట్లు మందమర్రి మండలానికి 112 కేటాయించడం జరిగిందని అన్నారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో మైనారిటీ షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మందమర్రి మున్సిపాలిటీ లోని 19వ వార్డులో గల కబరస్థాన్ కు ప్రహరీగోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిర్మాణానికి గల సమస్యలను త్వరలోనే పరిష్కరించి నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటన్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ పైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా

ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలు పై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో ఎ.టి.సి ఏర్పాటు కొరకు భూమి మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎ టి సి లలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు రక్షణ కవచం వ్యాక్సిన్ వేములవాడలో అవగాహన సదస్సు

- సుభాష్ నగర్ రజక సంఘం వద్ద హెపివి వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమం - గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉచిత టీకా.. సద్వినియోగం చేసుకోవాలని వైద్యుల పిలుపు
- కౌన్సిలర్లు ఇప్పపూల మమత అజయ్ మైలారం శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణం సుభాష్ నగర్ రజక సంఘం వద్ద హెపివి వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్యశ్రీ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.14 ఏళ్ల లోపు బాలికలకు (26-2-2011 నుండి 25-2-2012 మధ్య జన్మించిన వారు) ఈ వ్యాక్సిన్ ఎంతో అవసరమని తెలిపారు. మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన బాలికలందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్ - మమత, శ్రీనివాస్, రజక సంఘం నేతలు మైలారం రాము, బాలయ్య, దేవయ్యతో పాటు వైద్య, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

మినిట్ టూ మినిట్ కార్యక్రమం నిర్వహించనున్న మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

నీలగిరి వార్త మార్చ్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించనున్న, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల శిక్షణా తరగతులకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుండి సీఎస్ రామక్రిష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..ప్రజాపాలనను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించడం ముఖ్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా మార్చి 12న నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ అధికారులు, జిల్లా పంచాయతి అధికారుల నుండి రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు, పట్టణాల్లో శుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, పద్మజీవాడి,శ్రీ సాయి విజ్ఞాన్ స్కూల్ నందు రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ (ఆూవీఎ×) ఎస్.కె. మహమ్మద్ రఫీ, శంకర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. ఏ ఎన్ వి ఐ రఫీ మాట్లాడుతు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చందుర్తిలో కాళేశ్వరం నీళ్లు అందకపోవడం వల్ల అల్లాడుతున్న రైతులు

- ఎండిపోతున్న పొలాలు
- చిలుక పెంటయ్య రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని పొలాలు కుకాలేశ్వరం నీళ్లు అందకపోవడం వల్ల అల్లాడుతున్న రైతులు. ఈ పొలము దావకాన దేవయ్య రైతుది అలియాస్ బత్తుల దేవయ్య ఇది చందుర్తి మండల కేంద్రంలో పరిస్థితి ఇంకా చాలామంది రైతులే పొలాలు ఇదేవిధంగా ఉన్నాయి సకాలంలో నీళ్లు రాకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది దీనికి బాధ్యులు ఎవరు అని అడిగారు మరియు ఎండిన పొలము గేదెను కట్టేసిన రైతు సిర్రం రాజు ఇకనైనా నీళ్ళు అందలే చూడాలని ప్రశ్నించారు చిలుక పెంటయ్య రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ చందుర్తి ప్రభుత్వన్నీ ప్రశ్నించారు.

ఫుడ్ కమిషన్ సభ్యురాలు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాలా దేవి మంగళవారం కొవ్వూరు మండలం, కుమారదేవం, దొమ్మేరు వాడపల్లి ప్రాంతాల్లోని వసతి గృహాలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల , సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, అల్పాహారం, వసతి గృహాల్లోని ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంటశాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు సరైన పోషకాహారం అందుకుంటున్నారా అనే అంశంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పోషకాహారం, నాణ్యత పాటించాలి సేవా విధానం లో పారదర్శకత కలిగి ఉండాలనీ గంజిమాలా దేవి పేర్కొన్నారు.వసతి గృహాలలో అందుతున్న సదుపాయాలు పై వివరాలు తెలియ చెయ్యాలని కోరడం జరిగింది. వివరాలు చెప్పడానికి సంసహిస్తున్న విద్యార్థులకు నిజాయతీతో ఉండి నిజాన్ని నిర్భయంగా చెప్పాలని సూచించారు. విద్యార్థులకి వండి వడ్డించే వంటల్లో ఆహార పదార్థాలు సమగ్రంగా ఉడికేలా పర్యవేక్షణ చేయాలని అక్కడి అధికారులకు, సిబ్బందికి స్పష్టం చేశారు.తనిఖీలలో లోపాలు గుర్తించినవి వెంటనే వాటిని సరిదిద్దాలని, పాఠశాలలు, వసతి గృహాలు, ఐసీడీఎస్ కేంద్రాల్లో విద్యార్థులు సంపూర్ణ పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఫుడ్ కమిషన్ సభ్యురాలు అధికారులకు ఆదేశించారు.ఎఫ్‌పి షాపులను తనిఖీ చేసిన సందర్భంగా రేషన్ సరుకుల పంపిణీ సమయంలో తూకం విషయంలో పూర్తి ఖచ్చితత్వం పాటించాలని ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమాలా దేవి స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన బరువుకు తగ్గట్టుగా సరుకులు అందేలా దుకాణ డీలర్లు తగిన జాగ్రత్తలు

తీసుకోవాలని సూచించారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ తూకం పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే విషయాన్ని అధికారులు తరచూ తనిఖీ చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి పార్వతి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి టి శ్రీదేవి, జిల్లా మేనేజర్ బి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు...

మంత్రాలయం మార్చి 10 (నీలగిరి వార్త)

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫిబ్రవరి, మార్చి నెలల 28 రోజులు గాను కరెన్సీ 35207980 రూ.కాయిన్స్,1103000.రూ మొత్తం అమౌంట్ 36310998.రూబంగారు,28 గ్రాములు,వెండి,1000 గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ప్రజా ఆరోగ్యానికి భరోసా

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి ప్రజా ఆరోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని దీని ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన మైలవరపు వీర వెంకట సత్యనారాయణ అనే వ్యక్తి ఆరోగ్య ఖర్చులకై మంజూరైన రు.40 వేల చెక్ ను లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అనంతరం తాళ్లపూడి మండలం పెద్దేవం, సూరయ్యపేట గ్రామాల్లో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పాడే గేదెలకు సంబంధించి ఏ.ఈ.ఈ.పి.డి.సి.ఎల్ ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ ను పాడి రైతులు వనిమిరెడ్డి దుర్గా ప్రసాద్ రూ. 80, వేలు క్లయిమ్, సూరయ్య పేటకు చెందిన అడ్డా చిన్నరాములుకు రూ. 300000 లు, దాసరి సుబ్బారావు కు రూ. 80,000 లు, క్లయిమ్ అందించారు. ఈ కార్యక్రమం లో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గాప్రసాద్, కొటారు వెంకట్రావు, బోడపాటి గంగరాజు, చెన్నా సత్యనారాయణ కోడి శంకరం, తాళ్లపూడి మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఇండుగుల రామకృష్ణ, తిగిరిపల్లి కనకరత్నం, బట్టు రమేష్, నామన చిన బూరయ్య, శ్రీను, అన్నమరెడ్డి రమణ,

ఎలక్ట్రికల్ ఏ.డి నాయక్, ఏ.ఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చు అని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 ఏళ్లు వయసున్న బాలికలందరూ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని బాలికలకు భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యల నుండి కాపాడుతుందని తెలిపారు డిప్యూటీ డిఎంహెచ్వో జె.సంధ్య మాట్లాడుతూ ఈ వాక్సిన్ వల్ల రాబోయే తరం ఆడపిల్లలకు కేన్సర్ రాకుండా నిరోధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మద్దిపాటి ప్రకాశం, మండల టీడీపీ నాయకులు సిద్దా దుర్గారావు, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, తాళ్లపూడి మండలం బీజేపీ అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ, తిగిరిపల్లి కనకరత్నం, అన్నంరెడ్డి రమణ, బోడపాటి గంగరాజు, కోడి శంకరం, హాస్పిటల్ డా. అన్నపూర్ణ, డా. సుచందన సిబ్బంది మరియు ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ఎమ్మెల్సీ బొర్రా గోపి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి ఉపాధ్యాయుల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకోవటం తో పాటు, తనను గెలిపించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పుకునేందుకు ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ తాళ్లపూడి మండలానికి విచ్చేసారు. మంగళవారం తాళ్లపూడి మండలం లోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులను కలిశారు. ఉపాధ్యాయులు చెప్పిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాళ్లపూడి హైస్కూల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యత పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. బోధనేతర పనులు రద్దు చేసి, విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఐచ్చిక సెలవులు, స్థానిక సెలవులపై నిర్ణయాధికారాన్ని ఎంఈఓలు, హెచ్ఎంలకు కల్పించాలన్నారు. అలాగే, 11వ పీఆర్సీ గడువు ముగిసి 32

నెలలవుతున్నా పట్టించుకోని 12పీఆర్సీ కమిటీ చర్యలను దుయ్యబట్టారు. వెంటనే పీఆర్సీ వేసి 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు ఇవ్వాలని, రూ.30 వేల కోట్ల బకాయిల చెల్లింపునకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, ఎంటీఎస్, కేజీబీవీ కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అప్గ్రేడ్ అయిన పాఠశాలల్లో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని గోపీ మూర్తి డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు బి శంకర్, ప్రధాన కార్యదర్శి టి క్రాంతి కుమార్, జిల్లా కౌన్సిలర్స్ సిహెచ్ శ్రీనివాస్, కె కృష్ణవేణి, ఎమ్ రాజకుమారి, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి డి రాము మరియు యుటిఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయానికి ఆర్డిఓ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడిప్రజల సమస్యల పరిష్కరించడం, ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడం లో నిబద్ధతతో పని చేయాలని మండల స్థాయి అధికారులకు కొవ్వూరు ఇన్‌చార్జి ఆర్డీవో ఎం.రాజారమేష్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. కోవ్వూరు ఆర్డీఓ గా భాధ్యతలు చేబట్టిన అనంతరం మొదటి సారిగా తాళ్లపూడి మండలానికి విచ్చేసారు. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన తహశీల్దార్ లక్ష్మీ లావణ్య , ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, ఎస్సై టి.రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ కె.ఎస్.వీరన్న, తాళ్లపూడి పంచాయతీ కార్యదర్శి సుభాషిణి లతో వివిధ అంశాల పై సమీక్షించారు.

కెవిపిఎస్ ఆఫీస్ నందు సావిత్రిబాయి పూలే వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది

ఎమ్మిగనూరు మార్చి 10 నీలిగిరి వార్త

ఎమ్మిగనూరు మండలం లో ఈ సందర్భంగా అనంతరం కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి సప్పపోగు .తిమ్మన్న ఉపాధ్యక్షులు సుమాల రాజు గుడేకల్ ఆనందు కలుగొట్ల రంగన్న మాట్లాడుతూలిసావిత్రిబాయి పూలే (10 మార్చి1897) న ప్లేగు వ్యాధితో మరణించింది ని ఆమె ఒక విద్యావేత్త సంఘసంస్కర్త మరియు కవయిత్రి ఆధునిక భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయులుగా ఆమె నిన్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య కులమత బేధాలకుతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి బాలికలకు విద్య ఆవశ్యకత గురించి మాట్లాడారుసావిత్రిబాయి పూలే కులతత్వం మరియు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి డివిజన్ ఇంచార్జి రంగయ్య కెవిపిఎస్ నాయకులు , రాముడు, గంగన్న, లక్ష్మన్న ఏసేపులి తదితరులు పాల్గొన్నారు.